క్లుప్తంగా

రాపోలుకు ఉత్తమ పురస్కారం



దేవరుప్పుల: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పురోగతికి పాటుపడిన ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌చే మంగళవారం పురస్కారం అందుకున్నారు. రాపోలు ఉత్తమ పురస్కారం అందుకోవడంతో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణకు ఐక్యంగా ఉద్యమించాలి

స్టేషన్ ఘన్‌పూర్: ఎస్సీ వర్గీకరణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవపురం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేడ శ్యామ్, అధికార ప్రతినిధిగా ఎస్.రమణ, ప్రధాన కార్యదర్శిగా తరుణ్, ఉపాధ్యక్షుడిగా ప్రదీప్ ఎన్నికయ్యారు. సముద్రాల గ్రామ అధ్యక్షుడుగా ఎడ్ల సంతోష్, కార్యదర్శిగా జి సందీప్, కోశాధికారిగా జి.శ్రవన్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సుమన్, సహాయ కార్యదర్శిగా జి.జాన్ ఎన్నికయ్యారు.

నేడు సోమేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

పాలకుర్తి టౌన్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బి.లక్ష్మీప్రసన్న, చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ తెలిపారు. బుధవారం ఉదయం స్వామివారికి మేలుకొలుపు, ప్రాతకాల పూజ, బాలబోగ ప్రసార వితరణ, రుద్రహోమం, సాంస్కృతిక కార్యక్రమాలు, మహా నివేదన, ద్వారబంధనం, అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నిందితులను శిక్షించాలి



బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలో రిటైర్డ్ ఎంపీడీఓ నల్ల రామకృష్ణయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్, సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజకు న్యాయం చేయడమే సమన్యాయమన్నారు. రామకృష్ణయ్య హత్యకు కారకులు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దన్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

జనగామ రూరల్: కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని జూలై 26న చేపట్టిన చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్ పిలుపునిచ్చారు. మంగళవారు జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాల వేసి మాట్లాడారు. జూలైలో ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుపెట్టి అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రాజు, ఆశీర్వాదం, సాగర్, వెంకటేష్ ఉన్నారు.

రోడ్డుపై పడిన చెట్లను తొలగించిన పోలీసులు

పాలకుర్తి టౌన్: మండలంలోని ఎల్లారాయిని తొర్రూరు వద్ద మంగళవారం రాత్రి ఈదురు గాలులకు చెట్టు విరిగి రోడ్డుపై పడడంతో వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎస్సై తాళ్లపెల్లి శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది అక్కడి చెరుకొని ట్రాక్టర్ సాయంతో రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. పోలీస్ సిబ్బంది డి.శ్రీను, రాజేందర్, కుమార్, యాకన్న, త్యాగరాజు ఉన్నారు.

వివాహిత అదృశ్యం



కూతుళ్లతో అరుణ

నర్మెట: మండలంలోని ఇసుకబాయితండా ఆవాసప్రాంతం సంగడి తండాకు చెందిన సునావత్ అరుణ తన ఇద్దరి కూతుర్లు సంజన, అనస్వికతో కలిసి సోమవారం రాత్రి నుంచి అదృశ్యమైనట్లు ఎస్సై గైకాడి అనిల్ కుమార్ మంగళవారం తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆచూకి తెలిసినవారు ఎస్సై 87126 85204, స్టేషన్ 87126 85033, సీఐ 87126 85203 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

చిల్పూరు: కేజీబీవీలో పుస్తకాలు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్



జనగామ రూరల్: డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న జెడ్పీ సీఈఓ



బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలో.. సర్పంచ్ దివ్యతో ఉపాధ్యాయులు



ఘనంగా విద్యాదినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించి జెండా ఆవిష్కరణలు చేసి విద్యార్థులతో ర్యాలీలు చేపట్టారు. పలు పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌లు, పౌర పఠనాలయాలను అతిథులు ప్రారంభించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు మారాయని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ సీఈఓ వసంత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



జనగామ రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. డీఐఈఓ శ్రీనివాస్



కొడకండ్ల: మండల కేంద్రంలో విద్యార్థుల మానవహారం



దేవరుప్పలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ ప్రభాకర్



పాలకుర్తి టౌన్: పౌర పఠనాలయాన్ని ప్రారంభిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి



నర్మెట: మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్



జనగామ రూరల్: పట్టణంలోని బాలికల పాఠశాలలో..



రఘునాథపల్లి: డిక్షనరీలు అందజేస్తున్న సర్పంచ్ రాంరెడ్డి, హెచ్‌ఎం నాగరాజం



జఫర్‌గఢ్: విద్యాదినోత్సవ ర్యాలీలో జెడ్పీటీసీ ఇల్లందుల బేబి తదితరులు



లింగాలఘణపురం: పౌర పఠనాలయాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

ఒలింపిక్ రన్ ప్రారంభం



జనగామ: తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిర్వహించిన రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రారంభించారు. రైల్వేస్టేషన్ నుంచి జనగామ చౌరస్తా వరకు ఎమ్మెల్యే, డీసీపీ పి.సీతారాం, డీఈఓ రామ్, క్రీడలు, యువజన సర్వీసుల అధికారి గోపాల్‌రావు, అసోసియేషన్ ప్రతినిధులు, యువకులు, ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు.

విలేజ్ బస్ ఆఫీసర్ల వ్యవస్థతో సత్ఫలితాలు

రఘునాథపల్లి: ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అమల్లోకి తెచ్చిన విలేజ్ ఆఫీసర్ల వ్యవస్థ సత్ఫలితాలు ఇస్తుంది. రఘునాథపల్లి బస్టాండ్‌లో నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు, మహిళలు విలేజ్ బస్ ఆఫీసర్ కుర్ర సురేందర్ దృష్టికి తీసుకవచ్చారు. స్పందించిన ఆయన ఆర్టీసీ ఇంజనీర్ భాస్కర్‌కు సమస్య వివరించగా మంగళవారం వెంటనే బోరుబండి పంపి బోరు వేయించారు. అలాగే అశ్వరావుపల్లిలో బస్ ఆఫీసర్ గ్రామస్తులతో సమావేశం కాగా కళాశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరారు. బస్ ఆఫీసర్ సమస్య ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న దృష్టికి తీసుకెళ్లగా ఆమె బుధవారం నుంచే బస్సు సర్వీస్ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జనగామ రూరల్: కేంద్రంలోని బీజేపీ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని శామీర్‌పేటలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. రాంకోటి, తిరుపతి, మహేష్, మధు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడిలో అత్యుత్తమ బోధన



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జనగామ: సర్కారు బడిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అత్యుత్తమ బోధన అందిస్తున్నారని రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఎస్‌ఎంఆర్ గార్డెన్‌లో డీఈఓ రామ్ అధ్యక్షతన నిర్వహించిన విద్యాదినోత్సవంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా పాఠశాల విద్యలో చాలా మార్పులు వచ్చాయన్నారు. జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనం, రాగిజావ, దుస్తుల పంపిణీ, డిజిటల్ తరగతులు, మన ఊరు-మనబడి ఇలా అనేక కార్యక్రమాలతో పేద విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నాడని అన్నారు.

దాతలకు సత్కారం..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు కనీస మౌలిక వసతి సౌకర్యాలు కల్పిస్తూ తమలోని మానవత్వాన్ని చాటుకుంటున్న దాతలు డాక్టర చొల్లేటి రాజనరేందర్‌రెడ్డి(ఎన్ఆర్ఐ), లయన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కె.లక్ష్మీనారాయణ(ఎన్ఆర్ఐ), జి.రవీందర్, సీ.నరేందర్‌రెడ్డి, కల్నల్ భిక్షపతిలను శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేశారు. అందుబాటులో లేని దాతల తరుపున విద్యాశాఖ అధికారులు సత్కారాన్ని స్వీకరించారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయులు, లెక్చరర్లు తదితరులను సత్కరించారు. డీఆర్డీఓ రాంరెడ్డి, డీపీఓ వినోద్‌కుమార్, సీపీఓ ఇస్మాయిల్, డీఐఈఓ బైరి శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య తదితరులు ఉన్నారు.

మూడోసారి అధికారం బీఆర్‌ఎస్ పార్టీదే



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తరిగొప్పుల: తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టేది బీఆర్‌ఎస్ పార్టీనే అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మన ఊరు-మన బడి కార్యక్రమంలో మండలకేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రాణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్, ఎంపీటీసీలు మధుసూదన్‌రెడ్డి, చెన్నూరి ప్రమీల సంజీవ, భూక్య జుంలాల్‌నాయక్, నాయకులు వెంకట్‌రెడ్డి, జొన్నగోని కిష్టయ్య, అంకం రాజారాం, సుధీర్, రాజేశ్వర్‌గౌడ్, రామరాజు, బీమయ్య, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ జయరావు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ..

మండలంలోని అక్కరాజుపల్లి క్రాస్ రోడ్ వద్ద సీడీఎఫ్ నిధులతో నిర్మించనున్న ప్రయాణికుల ప్రాంగణం నిర్మాణానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ వీరేందర్, ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్ గౌడ్, శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి,సంపత్, జైపాల్‌రెడ్డి, రాజు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

లింగాలఘణపురం: గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ విమర్శించారు. మంగళవారం మండలంలోని కళ్లెంలో నెలకొన్న సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా 30 డబుల్‌బెడ్రూం ఇళ్లు ఉంటే అందులో ఉంటున్న నిరుపేదలకు కరెంట్, నీటి సరఫరా నిలిపివేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడ శ్రీనివాసు, ముమ్మాడి శ్రీనివాసు, పీఏసీఎస్ డైరెక్టర్ మూర్తి, రమేష్, మాజీ ఎంపీటీసీ రమేష్, బాల్నె శేఖర్, మల్లయ్య, భాస్కర్, శంకరయ్య, సంతప్, వెంకటేశ్, హరీష్, ఎండీ అలీ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న బేజాడి బీరప్ప

నర్మెట: పార్టీ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీకార్యకర్త సైనికుడిలా కృషిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప పిలుపునిచ్చారు. మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మండలంలోని మాన్సింగ్‌తండా, రామచంద్రుతండా, కొత్తతండా యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శక్తి కేంద్రాల్లో నేడు యోగాదివస్ నిర్వహించాలని, గురువారం నుంచి మహాసంపర్క్ యోజనలో భాగంగా గడపగడపకు వెళ్లి తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని కరపత్రాలు, స్టిక్కర్ల రూపంలో ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. నాయకులు సాక్కం అనిల్ కుమార్, నవీన్, తోకల శేఖర్, నాగేశ్వర్, వినోద్ కుమార్, నక్క సంపత్, శ్రీనివాస్, యాదగిరి, ప్రభాకర్, రాజు ఉన్నారు.

చేనేత కార్మికులకు ప్రత్యేక శిక్షణ

జనగామ రూరల్: పట్టణంలోని మినీ స్టేడియంలో జాతీయ చేనేత సేవా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం చేనేత కార్మికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత జిల్లా అధికారి చౌడేశ్వరీ పాల్గొని ప్రోగాం విశిష్టతను వివరించారు. జాతీయ చేనేత సేవా కేంద్రం సీనియర్ కార్మికుడు శ్రీనివాస్, ట్రైనర్ మల్లయ్య, అశోక్, 30 వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

బైక్ దగ్ధం



జనగామ: జనగామ పట్టణంలోని జయశంకర్‌నగర్(చిన్నమోరి) ఏరియాలో గుర్తుతెలియని వ్యక్తులు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను దగ్ధం చేసిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. ఏపీ రాష్ట్రానికి చెందిన భవన నిర్మాణ మేస్త్రీ కందుల అరుణ్ రెండు నెలల క్రితం రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ కొనుగోలు చేశారు. రాత్రి ఇంటి ముందు పార్కు చేయగా, రాత్రికి రాత్రే గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారు. దీంతో బైక్ పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు మనోవేదనకుగురై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పరామర్శ

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేటకు చెందిన తాళ్లపల్లి భారతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి పార్టీ బృందంతో కలిసి బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ నాగరాజు, శ్రీనివాస్, మల్లేష్, స్వామి, శ్రీనివాస్, మహేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

చదువుతో ఏదైనా సాధించొచ్చు



స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: చదువుతో ఏదైనా సాధించవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఇప్పగూడెంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో రూ.8.25 లక్షలతో జెడ్పీఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ క్లాస్‌రూమ్స్‌ను, ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన లైబ్రరీ కార్నర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్య ఒక వజ్రాయుధం లాంటిదని, చదువు సకల సమస్యలకు పరిష్కారం అని అన్నారు. ఆర్డీఓ కృష్ణవేణి, జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఘన్‌పూర్, ఇప్పగూడెం సర్పంచ్‌లు తాటికొండ సురేష్‌కుమార్, జక్కుల పరశురాములు, ఎంపీటీసీ శైలజఅజయ్‌రెడ్డి, ఏపీఎం కవిత, కోఆప్షన్ సభ్యుడు మహిపాషా పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం తెలంగాణ

రఘునాథపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, కుసుంబాయితండా, యాపలగడ్డతండా, జాఫర్‌గూడెం, రఘునాథపల్లిలో ఆయన ప్రగతి నివేదన యాత్ర చేపట్టారు. అయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు పోకల శివకుమార్, కొయ్యడ మల్లేష్, తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, దరావత్ రమేష్, కొర్ర జనుక్, శాగ సునీతల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వారాల రమేష్, వై కుమార్ గౌడ్, సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, విజయ్, బుచ్చయ్య, రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

నిరసనల నడుమ నివేదన యాత్ర

లింగాలఘణపురం: మండలంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే రాజయ్య చేపట్టిన ప్రజా నివేదన యాత్ర నిరసనల నడుమ కొనసాగింది. జీడికల్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. గ్రామంలో ఏం అభివృద్ధి సాధించారని వచ్చారు.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఏవీ, దళిత బంధు ఏదీ..? ఆలేరు నుంచి మూడు కిలో మీటర్ల రోడ్డు పరిస్థితి ఏందంటూ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండబోయిన మహేష్, మాజీ అధ్యక్షుడు కొండబోయిన రాజులతో పాటు మరికొంత మంది ప్రశ్నిస్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కొద్దిసేపు మాట్లాడి మధ్యలోనే ప్రసంగాన్ని ముగించి వెళ్లిపోతున్న సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది.

చెరువు ఎప్పుడు నింపుతారు..?

మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన ప్రజా నివేదన యాత్రలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చేసిన అభివృద్ధిని వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన వంగ ఉప్పలయ్య చెరువును ఎప్పుడు నింపుతావంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ప్రజా నివేదన యాత్రలో జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ మల్లికార్జున్ తదితరులుఉన్నారు.

సంక్షిప్త సమాచారం

స్నేహితుడికి చేయూత



తరిగొప్పుల: స్నేహితుడి భార్య అనారోగ్యంతో అకాలమరణం చెందగా స్నేహితులు ఆపన్న హస్తం అందించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1992-93 పదో తరగతి బ్యాచ్ విద్యార్థి ఎర్రోజు చంద్రమౌళి భార్య సుభాషిని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా, పూర్వ విద్యార్థులు బాధిత స్నేహితుడికి మంగళవారం రూ.28,200 ఆర్థికసాయం అందజేశారు. పెద్దన్న, సుంకరి నర్సింహులు, రవి, ఎదునూరి రాజు, ఉప్పలయ్య, మోగిళి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

టీఎల్‌ఎం పోటీల్లో నరేందర్‌కు ప్రథమ బహుమతి



రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి టీఎల్‌ఎం మేళా (బోధనోపకరణాలు)లో మండంలోని లక్ష్మీతండా ప్రాథమిక పాఠశాలకు చెందిన మేల నరేందర్‌కు ప్రథమ బహుమతి వరించింది. విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకొని నరేందర్‌ను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మెమోంటో, ప్రశంసపత్రంతో సత్కరించారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన నరేందర్‌ను పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు జె శ్రీహరి, ఆర్ అశోక్, సర్పంచ్ పయ్యావుల లావణ్యకుమార్‌లు అభినందించారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన పాము అండాలు మృతి చెందింది. కాగా, మృతురాలి కూతురు లక్ష్మి తోటి విద్యార్థులు రూ.18,100 ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాబుగౌడ్, నరేష్, నాగరాజు, రాజిరెడ్డి, పర్శరాములు పాల్గొన్నారు.

సన్మానం

కొడకండ్ల: కోరిన వెంటనే స్పందించి పాఠశాల భవనానికి రూ.25 వేలు అందించి రంగులు వేయించిన దాత నెమురుగొమ్ముల వెంగల్‌రావును మంగళవారం పాలకొండ ప్రాథమిక పాఠశాల యాజమాన్యం సన్మానించింది. సర్పంచ్ రాములునాయక్, ఎస్ఎంసీ చైర్మన్ నర్ర మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని దాత వెంగల్‌రావును సన్మానించి అభినందించారు. హెచ్‌ఎం సిద్దులు, ఉపసర్పంచ్ సరిత తదితరులు పాల్గొన్నారు.

గడువు పొడిగించాలి

బచ్చన్నపేట: జీవనోపాధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి గడువును పొడిగించాలని ఎంపీటీసీ మసూద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రలోని తహసీల్‌లో తహసీల్దార్ గంగాభవానికి వినతి పత్రాన్ని అందజేశారు.

నోటుపుస్తకాలు, పెన్నుల పంపిణీ

దేవరుప్పుల: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో విద్యాదినోత్సవం పురస్కరించుకొని ధర్మగడ్డ తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకుడు నల్ల వెంకటేశ్వర్లు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సర్పంచ్ సునీత, మాజీ సర్పంచ్ అరుణ, గ్రామ కార్యదర్శి అనిత, బీఆర్ఎస్ నాయకులు జనార్దన్, హెచ్‌ఎం జోగు వరప్రసాద్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, ఉషారాణి, అరుణ, అంగన్‌వాడీ టీచర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



చిల్పూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు(బుధవారం) చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే అధ్యాత్మిక దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. మంగళవారం ఆలయంలో వారు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అధ్యాత్మిక దినోత్సవం కోసం వచ్చే అధికారులు, శాశ్వత దాతలు, భక్తులకు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆదర్శ, కస్తూర్బాలో సరస్వతి పూజ

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ, కస్తూర్బా పాఠశాలలో వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఉపాధ్యాయులు సరస్వతి పూజ, హోమాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ సరస్వతి హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రిన్సిపాళ్లు శ్రీకాంత్, స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.